www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 2 నవంబర్ 2023

5

అన్నమయ్య

ఫిర్యాదులపై పూర్తి నివేదిక ఇవ్వాలి : 'బత్యాల'

ఆర్‌డిఒతో చర్చిస్తున్న బత్యాల

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ముసాయిదా ఎన్నికల ఓటర్ల జాబితా పై పూర్తి నివేదిక తమకు సమర్పించాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగల్రాయులు ఆర్‌డిఒ రామకృష్ణారెడ్డిని కోరారు. బుధవారం ముసాయిదా ఎన్నికల ఓటర్ల జాబితాపై ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ ఆధ్వర్యంలో రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ తరపున ఫిర్యాదులను పూర్తిస్థాయిలో పరిశీలించలేదని, వాటిని మరలా సమర్పిస్తున్నామని, ఇప్పటికైనా వాటన్నిటిని పరిశీలించి పూర్తిచేసి దానిపై ఒక నివేదికను ఇవ్వాల్సిందిగా బత్యాల ఆర్‌డిఒను కోరారు. ఓటర్ల జాబితా తికమకగా ఉందని, దాన్ని కూడా కొంత సవరించాలని తెలిపారు. ఓటర్ హెల్ప్ లైన్‌లో ఒకే వ్యక్తి రెండు ఓట్లు కలిగి ఉన్న వాటిని ఆన్‌లైన్ చేయడానికి ఆప్షన్ లేదని, తాము ఆన్‌లైన్ చేసిన వాటికి సమాధానం నివేదిక కూడా ఓటర్ హెల్ప్‌లైన్‌లో వచ్చే విధంగా అవకాశం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని తెలిపారు. వీటిపై ఆర్డిఓకు కూడా ఒక వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పలు పార్టీల నేతలు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలను తరిమి కొట్టాలి

- ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని సిఎం జగన్
- ప్రభుత్వ రంగంలో 'ఉక్కు' ఏర్పాటు చేయాలి
- నిరుపయోగంగా గండికోట ప్రాజెక్టు
- కాగితాల్లోనే సోమశిల ఎత్తిపోతల
- 95 శాతం పరిశ్రమలు మూసివేత
- బద్వేల్, కడప ప్రజా రక్షణభేరి బహిరంగ సభల్లో నాయకులు

ప్రజారక్షణభేరి బహిరంగ సభకు హాజరైన బద్వేల్ పట్టణ వాసులు

మాట్లాడుతున్న సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు ఎం.ఎ. గఫూర్

బద్వేల్ : అభివాదం తెల్పుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి- కడప ప్రతినిధి/బద్వేలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను తరిమికొట్టాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, కమిటీ సభ్యులు కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. మంగళ, బుధవారాల్లో బద్వేల్, కడప పట్టణాల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ, అసమానతలు లేని రాష్ట్రాభివృద్ధి కోసం నినాదంతో చేపట్టిన బస్సుయాత్ర సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభల్లో వారు ప్రసంగించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గఫూర్ మాట్లాడుతూ రాయలసీమ, నెల్లూరు జిల్లాలకు కృష్ణాజలాలతోనే మనుగడ సాగుతోందని తెలిపారు. కేంద్రంలోని బిజెపి సర్కారు అవకాశవాద రాజకీయాలతో దిగువ రాష్ట్రాలకు అన్యాయం చేస్తోందన్నారు. కర్నాటక ఎన్నికల తరుణంలో ఎగువభద్ర ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి రూ.ఆరు వేల కోట్లు కేటాయించిందన్నారు. తెలంగాణ ఎన్నికల తరుణంలో కృష్ణా జలాలపై ట్రిబ్యునల్ వేసి రాష్ట్రానికి అన్యాయం చేస్తోందని విమర్శించారు. ఇటువంటి చేష్టల కారణంగా బ్రహ్మంసాగర్, గండికోట, హంద్రీ నీవా వంటి ప్రాజెక్టులు ఎండిపోయే ప్రమాదం ఉందన్నారు. బద్వేల్ పట్టణ శివారులో నిరుపేదలు పెద్దసంఖ్యలో ఉన్నారని, అటువంటి నిరుపేదలకు టిడ్కోగృహాలను కేటాయించకుండా తాత్సారం చేయడం దుర్మార్గమన్నారు.

నిర్భందాలకు ఎదురొడ్డాలి : ప్రభాకర్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ నిర్భంధ విధానాలకు ఎదురొడ్డి నిలబడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ప్రభుత్వం అవలంభిస్తున్న ఉద్యోగ వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తే నిర్భందాల్ని ప్రయోగిస్తోందన్నారు. మన సంక్షేమం, మన పిల్లల భవిష్యత్ భాగుండాలనే నియంతృత్వ పోకడలను అధిగమించాలని తెలిపారు. ఇంటింటికీ వచ్చే రాజకీయ పార్టీలను తమ పిల్లల భవిష్యత్ కోసం ఎన్ని పరిశ్రమలు తెచ్చారో నిలదీయాలన్నారు. అంగన్వాడీ, ఉపాధ్యాయ, అసంఘటిత, సంఘటిత రంగాల ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా ప్రజాపోరాటాలను విస్తృతం చేయాలన్నారు.

ప్రభుత్వ రంగంలో 'ఉక్కు' ఏర్పాటు చేయాలి : కృష్ణయ్య

కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయడం ద్వారా నిరుద్యోగులకు, యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య అన్నారు. ఫలితంగా ఇక్కడి నుంచి ఇతర దేశాలకు, ఇతర రాష్ట్రాలకు వలసలు నిలిచిపోతా యని తెలిపారు. రాష్ట్రంలోని పాలకులు ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయడం ద్వారా లభించే ప్రయోజనాల్ని గమనించడం లేదన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రిక్రూట్‌మెంట్ అయిన మొదటి15 మంది ఇంజినీర్లలో తానూ ఒకడినని, ఉక్కు పరిశ్ర మను ఏర్పాటు చేస్తే జిల్లా ఆర్థిక, సామాజిక ముఖచిత్రంలో పెనుమార్పులు సంభవిస్తాయని చెప్పారు. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో రాష్ట్రంలోని పాలకులు విభజన హామీ లను నెర వేర్చాలని కేంద్రంపై ఒత్తిడి చేయడం లేదన్నారు.

ఆ పార్టీల విధానాలొక్కటే : ఉమామహేశ్వరరావు

రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేన విధానాలు ఒక్కటేనని, ఫలితంగా దేశ సంపదను కొద్ది మంది చేతుల్లో పోగుబడేలా చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర నాయకులు ఉమా మహేశ్వరరావు అన్నారు. ఫలితంగా పేదరికం, దారిద్ర్యం తాండవం చేస్తున్నాయని తెలిపారు. 16 రకాల నిత్యావసరాల ప్యాకేజీని అందించే సిపిఎం మోడల్ కావాలా, సంక్షేమ పథకాల పేరుతో కొంత మందికి అరకొర సంక్షేమ చర్యలకు పరిమితమయ్యే మోడల్ కావాలో ఆలోచించుకోవాలన్నారు.

సాగునీటి ప్రాజెక్టుల్లో కదలికేదీ : భాస్కరయ్య

జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల్లో ఎటువంటి కదలిక లేదని, ఫలితంగా లక్షలాది ఎకరాల ఆయకట్టు ప్రశ్నా ర్థకంగా మారిందని సిపిఎం రాష్ట్ర నాయకులు భాస్కరయ్య తెలిపారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఇంటింటికీ తిరగాలని చెబుతున్నాడని, పాదయాత్రలో తీసుకున్న అర్జీలు ఏమ య్యాయని నిలదీయాలని విజ్ఞప్తి చేశారు. బాబు హయాంలోని విద్యుత్ ఉద్యమంలో ముగ్గురిని బలి తీసు కున్నారని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఏడు షర తులతో యూజర్ ఛార్జీలను విధిస్తుండడంపై ఆందోళన వ్యక్తం చేశారు. స్మార్ట్‌ఫోన్ ఛార్జీల తరహాలో నగదు ఖర్చయిపోయిన వెంటనే కరెంటు సరఫరా నిలిచిపోయేలా స్మార్ట్‌మీటర్లు బిగిస్తున్నారని హెచ్చరించారు.

నూతన విద్యా విధానాన్ని నిలిపేయాలి : రమాదేవి

నూతన విద్యావిధానం పేరుతో పాఠశాలలను విలీనం చేస్తు న్నారని, ఫలితంగా స్త్రీలకు విద్యను దూరం చేయాలనే కుట్రతోనే ఇటు వంటి విధానాలను తీసు కొచ్చారని సిపిఎం రాష్ట్ర నాయకులు రమాదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ప్రతి మూడు నిమిషాలకు అత్యాచారం, ప్రతి 15 నిమిషాలకు ఒక హత్యలు చోటుచేసుకుంటున్న దశలో ఆడపిల్లలు విద్యాభ్యాసం సాగించడం సాధ్య పడడం లేదన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో భేటీ బచావో..భేటీ పడావో నినాదాలకు ఎటువంటి ఉపయోగం ఉండబోదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తామన్న హామీని నిలబెట్టుకోవాలన్నారు.కార్మికుల సంక్షేమబోర్డులోని నిధులను దారి మళ్లించి, భవన నిర్మాణ కార్మికులను గాలికి వదిలేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు శివకుమార్, మనోహర్, శ్రీనివాసులరెడ్డి, దస్తగిరిరెడ్డి, ఓబులేసు, శివకుమార్, చంద్రారెడ్డి, పాపిరెడ్డి ప్రజలు, రైతులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

కడప : కృష్ణయ్యకు వినతి పత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

బద్వేల్ : కళాజాతా నిర్వహిస్తున్న ప్రజానాట్య మండలి కళాకారులు

అమరజీవి త్యాగం మరువలేనిది : కలెక్టర్

పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్, జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనకు అమర జీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువ లేనిదని కలెక్టర్ గిరీష, ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డి, ఎస్‌పి కృష్ణారావు, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయ పేరడ్ మైదానంలో ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య అతిథులు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆంధ్రరాష్ట్రం కోసం త్యాగాలు చేసిన శ్రీ పొట్టిశ్రీరాములు వంటి ఎందరో త్యాగధనులును స్మరించుకుంటూ రాష్ట్రాభివృద్ధికి అంకిత భావంతో, నిబద్ధతతో ఆంధ్ర రాష్ట్రఅవతరణకు ప్రాణత్యాగం చేసిన అమరజీవి పొట్టిశ్రీరాములు తెలుగు వారందరికీ చిరస్మరనీయుడన్నారు. 1953 అక్టోబర్ 1 న కర్నూలు రాజధానిగాఆంధ్రరాష్ట్రం ఏర్పడిందని, తొలి బాషా ప్రయుక్త రాష్ట్రంగా నవంబర్ 1, 1956 న హైదరాబాద్ రాజధానిగా ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిందన్నారు. పూర్వీకులు మనకు ఇచ్చిన గౌరవాన్ని కొనసాగిస్తూ, తెలుగు ప్రముఖులును గౌరవించుకుంటూ, ఆంధ్రుల చరిత్రను స్మరించుకుంటూ భవిష్యత్ తరాలకు మార్గదర్శకంగా మనమందరం నిలవాలని ,పేర్కొన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం మద్రాస్‌లో శ్రీ పొట్టి శ్రీరాములు 58 రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి 1952 డిసెంబర్ 15న అమరులయ్యారన్నారు. ఆయన ఆత్మార్పణ తర్వాత ఆంధ్ర ప్రాంత జిల్లాలలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారన్నారు. . దేశంలోనే భాషాయుక్తంగా ఏర్పడిన ప్రథమ రాష్ట్రం మన ఆంధ్రప్రదేశ్. తెలుగు ప్రజల ఆత్మ గౌరవాన్ని చాటుకుంటూ నేడు మనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారులు చేసిన నృత్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. జాతీయ గీతాలాపనతో వేడుకలు ముగిశాయి.

బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి - రాయచోటి

బాల్య వివాహాలు పూర్తిగా నివారించి జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని నారాయణ కల్యాణ మండపంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణపై తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఎంఇఒలు, సిడిపిఒలు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, డ్వాక్రా మహిళలకు ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు పూర్తయినప్పటికీ ఇంకా బాల్య వివాహాలు జరగడం చాలా బాధాకరమన్నారు. బాల్య వివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితం నాశనం అవుతుందని తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. సచివాలయాల పరిధిలోని మహిళా పోలీసులు, పంచాయతీ కార్యదర్శులు, ఎఎన్ఎంలు, బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఎన్‌జిఒలు బాల్య వివాహాలు అధికంగా జరిగే ప్రాంతాలలో ప్రజలకు అవగాహన కల్పించి వివాహం చేసుకోబోయే అమ్మాయిలకు, అబ్బాయిలకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. చాలా పాఠశాలల్లో కేవలం పెళ్లి కోసమే అమ్మాయిలు డ్రాప్ అవుట్ అవుతుంటారని అమ్మాయిల డ్రాప్ అవుట్ లిస్టుపై ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఆర్‌డిఒలు, తహశీల్దార్లు, ఎంపిడిఒలు, ఐసిడిఎస్, వైద్యాధికారులు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో ప్రతి నెలా క్రమం తప్పకుండా డివిజన్, మండల, గ్రామస్థాయిలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ బాల్య వివాహాలు నివారించడంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. తెలిసి తెలియని చిన్న వయసులో బాలికలు వివాహం చేసుకోవడం జీవితంలో ఎదుగుదలకు ఎన్నో రకాలుగా అవరోధం కలిగిస్తుందన్నారు.మదనపల్లి ఎమ్మెల్యే నవాజ్‌బాష మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇందుకోసం గ్రామ, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఎస్‌పి కృష్ణారావు మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, బాల్య వివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. జిల్లాలో ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగినట్లయితే ఎఫ్ఐఆర్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల్య వివాహాలను ప్రోత్సహించే ఎంతటి వారినైనా సహించేది లేదని హెచ్చరించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి సహకరించాలన్నారు.ఎపి పోలీస్ హెల్ప్ లైన్100 ఉమెన్ హెల్ప్ లైన్ : 181 సాధారణ హెల్ప్ లైన్ : 112 కు ఫోన్ చేయాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు బేటి బచావో బేటి పడావో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పోరాడాలని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, మార్కెట్ యార్డ్ చైర్మన్ వెంకటేశ్వర్లు, రాయచోటి, మదనపల్లె, రాజంపేట, ఆర్డీవోలు రంగస్వామి, మురళి, రామకృష్ణారెడ్డి, ఐసిడిఎస్ పీడీ ధనలక్ష్మి పాల్గొన్నారు.

టాప్ సైంటిస్టుల జాబితాలో 'మిట్స్' ప్రొఫెసర్లు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ముగ్గురు ప్రొఫెసర్లు 2023 సంవత్సరానికి గానూ స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీ ప్రపంచంలోని టాప్ సైంటిస్టుల జాబితాలో ఉన్నారని ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ పేర్కొన్నారు. మెకానికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ శివయ్య, మెహర్ కుల్కాని, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన దిలీప్‌లకు ఈ ఘనత లభించిందన్నారు. పరిశోధన రంగంలో చేసిన కృషికి గాను ఈ ఘనత సాధించినట్లు తెలిపారు. ఈ అధ్యాపకులను కళాశాల కరెస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

క్రీడాకారులకు జెర్సీలు పంపిణీ

ప్రజాశక్తి - కడప : క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 12-18 సంవత్సరాలలోపు ఉన్న 120 మంది క్రీడాకారులకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(శాప్) డైరెక్టర్ మైఖేల్ డేనియల్ ప్రదీప్ కుమార్ చేతుల మీదుగా జెర్సీలు పంపిణీ చేశారు. బుధవారం కడప ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాకీ, ఫుట్‌బాల్, కరాటే, వాలీబాల్ క్రీడాకారులకు స్పోర్ట్స్ జెర్సీలను అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో మంచి ప్రతిభ ఘనపరిచే క్రీడాకారులకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ తరపున ఎప్పుడూ తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి క్రీడలను ఎంతో ప్రోత్సహిస్తున్నారని అన్నారు. క్రీడాకారులు కూడా ఆ విధంగా తమ ప్రతిభను చాటి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోచ్ అమృత్ రాజ్, ఫుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి సుధీర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆరోగ్య కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

సంక్షేమ పథకాల అమలు దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే నవాజ్ బాషా అన్నారు. బుధవారం 10వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం వార్డు కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి తండ్రి బాటలోనే పయనిస్తూ నవరత్నాలు అనే సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని కొనియాడారు. వార్డ్ కౌన్సిలర్ సుగుణ ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను చెప్పిన సమయానికి నెరవేరుస్తూ ప్రజలకు అండగా నిలిచారన్నారు. కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాల అమలు చేస్తూ అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల, కౌన్సిలర్లు పాల్ చంద్రశేఖర్, పి.రాజేష్, ఎస్.వి.రమణ, వెంకట శివారెడ్డి, ఇర్ఫాన్‌ఖాన్, ఈశ్వర్ నాయక్, శ్రీనివాసులు, రామిశెట్టి శివయ్య, సుధాకర్, రహీం,రేణుకమ్మ, కో-ఆప్షన్ మెంబర్ శారదమ్మ, వైసిపి కార్మిక విభాగం షరీఫ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డాక్టరేట్ పొందడం అభినందనీయం

ప్రజాశక్తి - రాయచోటి

వివిధ ప్రభుత్వ విభాగాలలో పనిచేస్తూ గ్రామీణ పట్టణ ప్రాంతాల సమాజా భివృద్ధిలో కృషి చేసినందుకు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ పాండిచ్చేరి వారి నుంచి గౌరవ డాక్టరేట్ పొందిన జిల్లా సెరికల్చర్ అధికారి పి.రాజశేఖర్‌రెడ్డిని కలెక్టర్ గిరీష బుధవారం తన ఛాంబర్‌లో అభినందించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ జారీ చేసిన గౌరవ డాక్టరేట్ ధ్రువీకరణ పత్రాన్ని కలెక్టర్ చేతుల మీదుగా రాజశేఖర్ రెడ్డి అందుకున్నారు. అక్టోబర్ 28న గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ యుఎస్ఎ వారు పాండిచ్చేరిలో నిర్వహించిన కాన్వకేషన్ లో గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని కమ్యూనిటీ డెవలప్మెంట్ స్పెషలైజేషన్ సోషియాలజీలో జిల్లా సిరికల్చర్ అధికారి పి.రాజశేఖర్ రెడ్డి కి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆయన 38 సంవత్సరాల ప్రభుత్వ సర్వీసులో వివిధ కేడర్లలో ప్రభుత్వ సేవలను అందించారు. అనేక రాష్ట్ర, జిల్లా స్థాయి అవార్డులను పొందారు.

ప్రజా రక్షణభేరి సభకు తరలిరండి

ప్రజాశక్తి-గాలివీడు : ఈ నెల 3న మదనపల్లి పట్టణంలో ప్రజా రక్షణభేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు పిలుపునిచ్చారు. బుధవారం ప్రచార జాతా వస్తున్న సందర్భంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందన్నారు. విద్యుత్, ఆర్‌టిసి ఛార్జీలు, గ్యాస్ ధరల పెంపుతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేసి భారత ఆర్థిక సంపద కార్పొరేట్ల చేతిలో పెట్టి అసమానతలకు కారణమవుతున్నారని పేర్కొన్నారు. ఉద్యోగుల పెన్షన్, కార్మిక చట్టాల ఉల్లంఘన లేబర్ కోడ్ అమలు వ్యతిరేకించాలన్నారు. నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఉపాధి అవకాశాలను పరిశ్రమలను నెలకొల్పా లన్నారు. నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న బహిరంగసభకు పెద్ద ఎత్తున ప్రజలు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు భాస్కర్, మాధవయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.ఓబులమ్మ, మండల కార్యదర్శి ఎం.లక్ష్మిదేవి, బి.రెడ్డెయ్య, జి.భోగేశ్వరయ్య పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ఆరోగ్య కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

డిఎంహెచ్ఒ కొండయ్యకు వినతిపత్రం ఇస్తున్న ఆరోగ్య కార్యకర్తలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న మహిళ ఆరోగ్య కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని డిఎంహెచ్ఒ డాక్టర్ కొండయ్యకు యూనియన్ సభ్యులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎపి గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రెటరీస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.లీలావతి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్య శాఖలో పనిచేసే ఎఎన్ఎంలు, సచివాలయ హెల్త్ సెక్రెటరీలు వారం రోజుల నుంచి 5 మంది విధులు నిర్వహిస్తున్న సమయంలో చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనలపై ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న సచివాలయం ఎఎన్ఎం, హెల్త్ సెక్రెటరీలైన మహిళా ఉద్యోగులకు ఆన్‌లైన్ యాప్స్ వలన పనిభారం పెరిగి అధిక ఒత్తిడి గురవుతున్నారన్నారు. వారి ఆరోగ్యం దెబ్బతింటోందని, విధులు నిర్వహిస్తున్న సమయంలో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఇలాంటి సంఘటనలపై ఆరోగ్యాన్ని పూర్తిగా దెబ్బతీసే ఆన్‌లైన్ యాప్స్ కుదించి పనిభారాన్ని తగ్గించాలని, యూనిఫామ్ అలవెన్స్, బయోమెట్రిక్ సడలింపు, అన్ని రకాల సెలవులు హెచ్ఆర్ఎంఎస్ లాగిన్‌లో పొందుపరచాలనే విషయాలను పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమాన్ని కోరి 24 గంటలు అందుబాటులో ఉంటూ సేవ చేసే ఆరోగ్య కార్యకర్తల సమస్యలపై నిర్లక్ష్యం విడనాడి వారి సంక్షేమాన్ని కోరి ప్రభుత్వం మరియు ఉన్నతాధికారులు ఈ విషయాలపై ఉన్నతంగా ఆలోచించి ఈ ఆన్‌లైన్ యాప్స్ కుదించి పనిభారం పనిఒత్తిడి తగ్గించాలన్నారు. వారికి ఉన్నటువంటి సమస్యలన్నీ న్యాయమైనవని భావించి వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి స్పందిస్తూ మహిళా ఆరోగ్య కార్యకర్తల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు.

క్రీడాకారులతో ఎంపిటిసి శేఖర్‌రెడ్డి

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఊటుకూరు ఎంపిటిసి నాగచంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ద్రోణాచార్య మార్షల్‌ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు అక్టోబర్ 29న కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి తేక్వాండో పోటీలలో ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు. వారికి బుధవారం జిఎంసి కళ్యాణ మంటపంలో నాగ చంద్రశేఖర్‌రెడ్డి పతకాలు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువతోపాటు క్రీడల్లోనూ రాణించగలగాలని, ముఖ్యంగా నేటి పరిస్థితులలో యువతకు మార్షల్ ఆర్ట్స్ ఆవశ్యమని తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ సాధన వలన శారీరక ఆరోగ్యంతో పాటు మానసికంగా ఆత్మస్థైర్యంతో మెలగగలుగుతారని అన్నారు. ద్రోణాచార్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మన ప్రాంతానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురా వాలని ఆకాంక్షించారు. అకాడమీకి, క్రీడాకారులకు తన సహాయ సహకారాలు సదా ఉంటాయని తెలియజేశారు. మాస్టర్ సునీల్ మాట్లాడుతూ కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో ఎస్.కౌశిక్, బి.కౌశిక్, బాలాజీ లు రజత పతకాలు, బి.సాయి పవన్, రేశ్వంత్ కాంస్య పతకాలు సాధించారని తెలిపారు. వీరు డిసెంబర్ మాసంలో ఒంగోలులో జరగబోవు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలియజేశారు. కార్యక్రమంలో అకాడమీ ఉపాధ్యక్షులు బచోటిభాస్కర్, ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, కోచ్ కె.గంగారాం, విజయ్ భాస్కర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

'జగనన్నకు చెబుదాం'ను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-కలికిరి

జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ గంగయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఉదయం 9 గంటలకు కలికిరి మార్కెట్ యార్డ్ ఆవరణంలో కలెక్టర్ గిరీష ఆధ్వర్యంలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలన్నారు కార్యక్రమంలో ప్రజా సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించి పరిష్కారము కొరకు చర్యలు తీసుకుంటారని చెప్పారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోసుకోవాలని కోరారు.

నేడు సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-గాలివీడు

మండల పరిధిలోని గోరాన్ చెరువు గ్రామంలో రూ.1.60 కోట్లతో నిర్మించిన సచివాలయ సముదాయ భవనాలు సచివాలయం రైతు భరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్, పాలకేంద్రం, డిజిటల్ లైబ్రరీ గురువారం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రారంభిస్తారని సర్పంచ్ దీప్తి, వైస్ ఎంపిపి-1 మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి, ఎంపిపి2 గాలి శ్రీనివాసులు పేర్కొన్నారు.

జీతాల పెంపుపై కార్మికుల హర్షం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

నగర పంచాయతీ పారిశుధ్య కార్మికులకు వేతనాలు పెంచడం పట్ల కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. పారిశుధ్య కార్మికులకు ఆఫ్‌కాస్ట్ కింద రూ.24వేలు, వాటర్‌మేన్‌లకు రూ.18వేలు పెంపు, నగర పంచాయతీ కార్యాలయపు సిబ్బందికి రూ.15వేలు పెంచిందన్నారు. నగర పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు జీతాలు పెంపుపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, కమిషనర్ పి.ఆర్.మనోహర్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వేతనాల పెంపుకోసం ఎదురు చూశామని, ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఎట్టకేలకు వైసిపి ప్రభుత్వంలో వేతనాలు పెంచడం సంతోషకరమన్నారు. సిఎం జగన్‌కు, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, కమిషనర్‌కు, నగర పంచాయతీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మండలంలో పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

పింఛన్‌ను పంపిణీ చేస్తున్న వాలంటీర్

మండలంలో గ్రామ సచివాలయాల పరిధిలో బుధవారం గ్రామ వాలంటీర్ల ద్వారా పింఛన్లు పంపిణీ జరుగుతున్నట్లు ఎంపి డిఒ సురేంద్రనాథ్ తెలిపారు. మండలంలో అన్ని రకాల పింఛన్లను లబ్ధిదారులు 6,314 మందికి రూ.1,74,26,750లు పెన్షన్లు పంపిణీ చేయనన్నట్లు తెలిపారు. గంగిరెడ్డిపల్లిలో వాలంటీర్ సునీత, గ్రామ సచివాలయం కన్వీనర్ మహేష్‌రెడ్డిలు పింఛన్లు పంపిణీ చేశారు.

మాగిరెడ్డిగారిపల్లిలో పశు విజ్ఞానబడి

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని కల్పనాయని చెరువు గ్రామం మూగిరెడ్డిగారిపల్లెలో బుధవారం పశు విజ్ఞాన బడి కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ డైరెక్టర్ డి.మాలకొండయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పశువులు పట్ల జాగ్రతలు, మెలుకవలు గురించి రైతులకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం పశు సంవర్ధక శాఖలో అమలులో ఉన్నటువంటి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ గురించి వివరంగా రైతులకు తెలిపారు. రైతు భరోసా కేంద్రం ద్వారా ఇన్‌పుట్ సరఫరాల ద్వారా అందుబాటులో ఉన్నటువంటి దాణా, మెనరల్ మిక్చర్, పశు దాణా మొదలగు శాఖా పరంగా అందు బాటులో ఉన్న స్కీమ్స్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నీలకంఠరావు పేట పశు వైద్య అధికారి డాక్టర్ సరోజ కీర్తన మాట్లాడుతూ గ్రామాల్లో పశు పెంపకదరులకి రైతు భరోసా కేంద్రంలో గ్రామ పశు వైద్య సహాయకులు ఎల్లప్పుడూ అందు బాటులో ఉంటారని తెలిపారు. వారి సేవలను రైతులు సమగ్రంగా వాడుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధులకు సరైన సమయంలో టీకాలు వేయించాలని క్రమం తప్పకుండా పశువులకు డివార్మింగ్ మందులను తాగించాలన్నారు. గర్భకోశ సమస్యలు ఉన్నట్లయితే వెంటనే పశు వైద్యాధికారిని కలిసి తగిన వైద్యం చేయించుకోవాలని కోరారు. పశు విజ్ఞానబడి కార్యక్రమం ద్వారా 34ఆవులు , 12గెదేలు, 240 గొర్రెలు, మేకలకు వైద్య అందించినట్లు తెలిపారు. అనంతరం ఆయన కల్పనాయని చెరువు రైతు భరోసా కేంద్రాన్ని, గువ్వల చెరువు వేటర్నరీ పశు వైద్య శాలను సందర్శించారు. కార్యక్రమంలో గువ్వల చెరువు పశు వైద్యాధికారి విష్ణు వర్ధన్ రెడ్డి, విర్బాక్ కంపెనీ సిబ్బంది, పశు సంవర్ధక సహాయకులు గణేష్ సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Lavani Ismail khan S/0 L. Kareem khan Residing at door no:6-237-G-8-46-1 Devalam street, madanapalle town and mandal Annamayya dist, Ap. Pin:517325 passport no: M7358617 in my passport my wife name was wrongly in L. Haseena bee instead my wife correct name was Lavani HASEENA BEGUM.

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL DISTRICT JUDGE, MADANAPALLE

G.W.O.P. NO. 48 OF 2023

Smt.P.Shobha, W/o Late P.Sreenivasulu, Hindu, aged about 30 years, residing at boggulapalle, Nallamada Mandal, Ananthapur District.
...Petitioner

Vs

P.Salamma, W/o Late P.Thippaiah, Hindu, Aged about 50 years, R/o Devalacheruvu H/o Gollavari palli Village, H/o Thamballapalle, Mulakalacheruvu Mandal, Annamayya Dist. ...Respondent

GENERAL NOTICE

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా మైనర్ పిల్లలు అయిన వర్షిణి మరియు మునిచరణ్ పిల్లలను పిటీషనర్ అయిన శోభకు స్వయాన పిల్లలు. సదరు మైనరు పిల్లలను రెస్పాండెంట్ అయిన సాలమ్మ భర్త లేట్ పి.తిప్పయ్య, దేవులచెర్వు, మొలకలచెర్వు మండలం వద్ద నుండి తన (పిటీషనర్-శోభ) సంరక్షణకు (Custody) కోరుతూ దాఖలు చేసిన దావానుకు ఎవ్వరికైనా ఆక్షేపణలు వున్న యెడల పైన కనిన కోర్టు నందు తేదీ: 16.11.2023 న ఉదయం 10-30 గం॥లకు హాజరై ఆక్షేపణలు తెలుపుకోవచ్చును. లేనంతట పరోక్షముగానైను తెలుపుకోవచ్చును.

//By Order of the Court//

A.SUJATHA, M.A.,B.L.,
Advocate, MADANAPALLE.

ఆర్‌బికెలు రైతులకు విజ్ఞాన కేంద్రాలు : 'గడికోట'

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

జగన్ ప్రభుత్వం రైతు ముంగిటకే ప్రభుత్వ సేవలను అందిస్తోందని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం లక్కిరెడ్డిపల్లె మండలం కుర్నూతల నూతన వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్ర భవనం ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమ ధ్యేయంగా ముందుకు వెళున్నారన్నారు. ఇందులో భాగంగా గ్రామాల్లో రైతుల ముంగిటకు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించేందుకు వీలుగా రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతులకు విజ్ఞాన కేంద్రాలుగా ఉన్న రైతు భరోసా కేంద్రాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకొని సేవలను పొందాలని కోరారు. ముఖ్యంగా రైతు భరోసా కేంద్రాల్లో నాణ్యమైన విత్తనాలను, మందులను అందిస్తోందన్నారు. గ్రామాల్లో వ్యవసాయ అధికారులు, సిబ్బంది అందుబాటులో వుండి రైతులకు అవసరమైన సలహాలు, సూచనలతోపాటు అవసరమైన ఇతర సేవలను అందించడం జరుగుతొందన్నారు. కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, మాజీ ఎంపిపి అంబాబత్తిన రెడ్డయ్య, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, సర్పంచ్ లు వెంకట నారాయణ రెడ్డి, రమణయ్య, సిద్దక నాగిరెడ్డి, ఎంపీటీసీలు జగన్ మోహన్ రెడ్డి,ఉప సర్పంచ్‌లు రాజారెడ్డి, సంజీవ రెడ్డి,వైయస్సార్సీపి నాయకులు కొండారెడ్డి, దియ్యల సుబ్బయ్య, నారాయణరాజు, ఉప్పు శ్రీను, మట్లి రెర్దెయ్య, జయరాం, ఓబుల్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి,సీతారామ రాజు, డీలర్ సుబ్బరాయుడు, రమేష్, శేఖర్, వాసుదేవరాజు, కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

'పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిది'

కలకడ : పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎంపిపి శ్రీదేవిరవికుమార్

ప్రజాశక్తి-కలకడ

ఆంధ్రుల ఆశాజ్యోతి గా పొట్టి శ్రీరాములు చరిత్రలో మిగిలిపోయారని ఎంపిపి శ్రీదేవి రవికుమార్ కొనియాడారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం అవతరించడానికి ఎంతో కష్టపడి కృషి చేసిన ఫలితంగానే ఆంధ్రప్రదేశ్ అవతరించిందని పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడానికి ఆయన చేసిన త్యాగపనానికి గుర్తుగా గతంలో నెల్లూరు జిల్లాగా ఉన్న ప్రాంతాన్ని పొట్టి శ్రీరాములు జిల్లాగా మార్చారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ పరమేశ్వర్ రెడ్డి, ఇఒపిఆర్‌డి లతీఫ్‌ఖాన్, ఎపిఒ చెన్నకేశవులు, జూనియర్ అసిస్టెంట్ బాషా మొహద్దీన్, సెక్రటరీ నాగభూషణ పాల్గొన్నారు. **పెనగలూరు :** మండలంలోని చక్రంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు. వివిధ పోటీల్లో నియోజకవర్గ మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ప్రధానోపాధ్యాయులు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో అజయ్‌రెడ్డిని మెమెంటో, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని బాగా చదువుకుని ఉన్నత స్థాయి లోకి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు ధనుంజయ రెడ్డి, సర్పంచ్, పాఠశాల కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. **పీలేరు:** ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మన ఆంధ్ర రాష్ట్రం కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించిన మహా పురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. పట్టణంలోని ఆర్యవైశ్య సంఘము, వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో అమరజీవి ఆత్మశాంతి కోరుతూ నినాదాలు చేశారకార్యక్రమంలో కూన సత్యనారాయణ శెట్టి, కేసర్ల బాలసుబ్రమణ్యం, రేవూరి సుధీర్, దేవతి రవి కుమార్, సోమిశెట్టి సురేష్ బాబు, పామిడి జయచంద్ర, జూటూరు అరవింద్ బాబు, ఆమూరి శివ ఫణేష్, ఆమూరి మహీధర్, ఆమూరి శంకర్నాథ్, ఒంటిమిట్ట బాలాజీ, అమరా సత్య, చింతల వంశీధర్, పామిడి మల్లికార్జున శెట్టి, తిరుపాలయ్య, సోమిశెట్టి హరీష్, మువ్వల రమేష్, రాచపల్లిఅనిల్, శరత్, దేవతి ఆంజనేయులుశెట్టి పాల్గొన్నారు. **తంబళ్లపల్లె :** మండలంలోని అన్ని పాఠశాలల్లోనూ బుధవారం నవంబరు ఒకటి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలతో పూజలు చేసి ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు ఆంధ్రరాష్ట్రం ఏర్పడేందుకు ఆమరణ నిరాహార దీక్ష సంఘటనపై విద్యార్థులకు వివరించారు. ఆంధ్ర రాష్ట్రానికి పొట్టి శ్రీరాములు చేసిన సేవలు అజరామరం కొనియాడారు.

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం :'చింతల'

ప్రజా సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి

ప్రజాశక్తి-కలికిరి

గడపగడపతోనే సమస్యలు పరిష్కారమౌతాయని స్థానిక ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక పట్టణంలోని సిద్ధార్థ స్కూల్, లేపాక్షి మిషన్ ప్రాంతాలలో గడపగడప కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి తిరిగి సమస్యల అడిగి తెలుసుకుని పథకాల అమలు అవుతున్న పరిస్థితిపై ఆరా తీశారు. సమస్యలు ఉన్నవారిని పిలిపించి సంబంధిత అధికారులతో సమస్యలు పరిష్కారమయ్యేటట్లు చూడాలని ఆదేశించారు. మురికినీటి కాలివలు, వీధి దీపాలు, రేషన్ కార్డులు, జగనన్న కాలనీ, తదితర అంశాల పైన సమస్యలు వచ్చినట్లు అధికారులతో చర్చించి పరిష్కారం ఏ విధంగా చూడాలని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుత వైసిపి ప్రభుత్వం జగనన్న ఆధ్వర్యంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందేలా చూసారని రాబోవు ఎన్నికలలో తిరిగి వైసిపికి పట్టంకట్టాలని తెలిపారు. కార్యక్రమంలో నల్లారి తిమ్మారెడ్డి, మండల కన్వీనర్ చింతల రమేష్‌రెడ్డి, ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, జడ్‌పిటిసి పద్మజ లోకవర్ధన్, ఎంపిడిఒ గంగయ్య యాదవ్ తహశీల్దార్ భాగ్యలత, జిల్లా ఎస్‌సి సెల్ కార్యదర్శి వి.హరి, విద్యుత్ శాఖ ఎఇ ముజిబీర్ రహమాన్, ఎస్ఐ రహిముల్లా, సర్పంచులు రెడ్డివారి వెంకటరెడ్డి, గంగయ్య పాల్గొన్నారు.

చంద్రబాబు బెయిల్‌పై టిడిపి నాయకుల హర్షం

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడుకు మధ్యంతర బెయిల్ మంజూరు కావడంతో ఎన్ఆర్ఐ టిడిపి కువైట్, జనసేన సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. నిజం గెలవాలి, ధర్మం నిలబడాలి అనే కార్యక్రమాన్ని కొండూరి వెంకట్, ప్రధాన కార్యదర్శి మల్లి మారోతు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కిల్ స్కాం కేసులో చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి 53 రోజులు నిర్బంధించడం జరిగిందన్నారు. ఎట్టకేలకు న్యాయ స్థానం మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో టిడిపి శ్రేణుల్లో ఉత్సాహం పెల్లుబికిందన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టిడిపి గల్ఫ్ కౌన్సిల్ సభ్యులు వెంకట్‌కోడూరి, సీనియర్ నాయకులు వెనిగాళ్ళ బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి మల్లి మారోతు, కోశాధికారి మోహన్ రాచూరి, అస్మా, హవాల్లి గవర్నరేట్ కో-ఆర్డినేటర్లు ముస్తాక్, రెడ్డయ్య చౌదరి, జనసేన నాయకులు పత్తి సుబ్బారాయుడు పాల్గొన్నారు. **వీరబల్లి :** చంద్రబాబుకు మధ్యంతర బెయిల్ రావడంతో బస్టాండ్ ఆవరణంలో మండల టిడిపి శ్రేణులు హర్షం వ్యక్తం చేసి బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకుడు బ్యాంక్ రామచంద్రారెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు భాను గోపాల్‌రాజు, రాంమోహన్ రెడ్డి, మండల బిసి నాయకుడు తుమ్మల రమేష్, జయచంద్రరెడ్డి, వినయ్ కుమార్, రమణ, గంగయ్య, సుధాకర్, సీతారామ రాజు, హరి పాల్గొన్నారు. **నందలూరు :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు జైలు నుంచి విడుదలైన సందర్భంగా మండలం లోని టివి పురం గ్రామానికి చెందిన టిడిపి అభిమాని తంగా నాగరాజు తమ గ్రామం లోని గుడి నుంచి ఒంటిమిట్ట రామాలయం వరకు బుధవారం పాద యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా మంటపంపల్లె వద్ద నందలూరు మండల టిడిపి అధ్యక్షులు జంగం శెట్టి సుబ్బయ్య, క్లస్టర్ ఇన్‌ఛార్జి పసుపు లేటి ప్రవీణ్, నాగిరెడ్డిపల్లె గ్రామ కమిటీ అధ్యక్షులు గంధం గంగాధర్, ఎస్‌సి సెల్ పార్లమెంటు అధ్యక్షులు జ్యోతి శివ పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.

కరువు మండలాల ప్రకటన కంటి తుడుపే..!

ప్రజాశక్తి - వేంపల్లె

వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో కరువు మండలాలను ప్రకటించడంలో ఆలస్యం చేయడమే కాక అన్యాయం చేసిందని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి విమర్శించారు. బుధవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కర్ణాటక ప్రభుత్వం సెప్టెంబర్ 24నే కరువు ప్రాంతాలను ప్రకటించిందన్నారు. కేంద్ర అధికారుల బృందం రాష్ట్రానికి వచ్చి క్షేత్ర పరిశీలన చేసి కూడా వెళ్లారని తెలిపారు. కాని జగన్ ప్రభుత్వం అక్టోబర్ 31న ప్రకటించిందని చెప్పారు. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో, 440 మండలాల్లో వర్షపాతం తగ్గడంతో కరువు నెలకొందన్నారు. వైకాపా ప్రభుత్వం కేవలం 103 మండలాలను మాత్రమే కరువుగా ప్రకటించి, రాష్ట్ర ప్రజలను అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కడప జిల్లాలో ఒక్క మండలాన్ని కూడా కరువు కింద ప్రకటించకపోవడం దారుణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాలపై పునరాలోచించి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. యుద్ధ ప్రాతిపదికన కరువు సహాయక చర్యలు చేపట్టాలని తులసిరెడ్డి కోరారు. విలేకరుల సమావేశంలో పులివెందుల మండల కమిటీ అధ్యక్షుడు కేతిరెడ్డి తిరుపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శులు రమేష్, బాలం సుబ్బరాయుడు, సమన్వయ కమిటీ సభ్యులు ఉత్తన్న, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

జంప్‌రోప్ క్రీడాకారుడికి ప్రోత్సాహం

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మహమ్మద్ బాషా అంతర్జాతీయ స్థాయి జంప్ రోప్ క్రీడకు ఎంపికయ్యాడు. ఈ క్రీడాకారుడు థాయిలాండ్‌లో జరిగే పోటీలో పాల్గొనబోతున్న సం దర్భంగా బుధవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. మైదుకూరు ముస్లింల తరుపున ప్రోత్సా హకం గా రూ.50వేల నగదును మైదుకూరు అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎపి మస్తాన్ చేతుల మీదుగా అందించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో పతకం సాధించి, పేరు ప్రఖ్యాతలు తీసుకరావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు అన్నిటా నైపుణ్యం సాధించాలని కోరారు. కార్యక్రమములో న్యాయవాది అబ్దుల్లా, ఎ.యాకూబ్ హుస్సేన్, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, ఎస్ఐలు మద్దిలేటి, రమణ, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు పులివెందుల క్రీడాకారులు

ప్రజాశక్తి - పులివెందుల రూరల్

రాష్ట్ర స్థాయి హాకీ పోటీలకు పులివెందులకు చెందిన హాకీ క్రీడాకారులు ఎంపికైనట్లు స్థానిక ఇండోర్ స్టేడియం ఇన్‌ఛార్జి ఎం.శేఖర్, హాకీ కోచ్ రవికుమార్ తెలిపారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లె గ్రామంలో ఈ నెల 3 నుండి 5వ తేదీ వరకు 67వ స్కూల్ గేమ్స్ అండర్-17 రాష్ట్రస్థాయి హాకీ టోర్నమెంట్‌కు పులి వెందులకు చెందిన క్రీడా కారులు చందు, సుశాంత్ ఎంపికైనట్లు వారు తెలి పారు ఎంపికైన క్రీడాకారులకు ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, పాడా ఒఎస్‌డి అనిల్‌కుమార్‌రెడ్డి, స్టెప్ సిఇఒ సాయి గ్రేస్, చీఫ్ కోచ్ అమృత్‌రాజ్, పులివెందుల ఇండోర్ స్టేడియం ఇన్‌ఛార్జి ఎం శేఖర్, హాకీ కోచ్ రవికుమార్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

అన్ని జిల్లా కమిటీలు రద్దు

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ఎస్సీ జనసంఘం జాతీయ అధ్యక్షులు దాస గాని కుల్లాయప్ప ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జనసంఘం జిల్లా కమిటీలను రద్దు చేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెద్దరాజు తెలిపారు. స్థానిక కార్యాలయంలో బుధ వారం ఆయన మాట్లా డుతూ 2024 జనవరిలో కమిటీలను పునర్నిర్మాణం చేస్తామన్నారు. ఇప్పటి వరకు కమిటీలో బాధ్యతాయుతంగా పని చేసిన వారితోపాటు కొత్తవారికి కూడా భవిష్యత్తులో అవకాశం కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకులు బత్తల సుబ్బరాయుడు, పసుపు లేటి శివకృష్ణ, రవీంద్ర పాల్గొన్నారు

వ్యాయామం ఆరోగ్యానికి రక్ష

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

మంచి అలవాట్లు, వ్యాయామం ఆరోగ్యానికి రక్ష అని కల్లూరు ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారి మహాలక్ష్మి తెలిపారు. మండలంలోని కామనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సోములవారిపల్లె రెండవ సచివాలయంలో బుధ వారం జరిగిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వ్యక్తిగత ఆరోగ్య సమాచారం అనే కర దీపికను వైద్యాధికారి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కరదీపికలో సామాన్య ప్రజలకు అవసరమైన ఆరోగ్య పరమైన సమాచారం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ ఇందు లోని సమాచారాన్ని అవగాహన చేసుకోవాలని కోరారు. వ్యాయామం ద్వారా వ్యాధుల నుండి సురక్షితంగా ఉండవచ్చని వైద్యాధికారి పేర్కొన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ బి.ఏ.వరప్రసాద్, యంఎల్‌హెచ్‌పీ గంగ తులసీ, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆరోగ్య కార్యకర్త గాయత్రి, ఆశా కార్యకర్తలు కరుణామణి, చంచమ్మ, సాలమ్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

శ్రావణిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీలకు ఎన్‌టిపల్లె విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి -నందలూరు

మండలంలోని నల్లతిమ్మాయిగారిపల్లె గ్రామపంచాయతీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న బి.శ్రావణి అండర్-14 త్రోబాల్‌లో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.రమణమ్మ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆమె మాట్లాడుతూ జిల్లాలోని నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో నిర్వహించిన ఎస్‌జిఎఫ్ అండర్-14 బాలికల విభాగం త్రో బాల్‌లో విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు తమ విద్యార్థి ఎంపిక కావడం సంతోషదాయకమన్నారు. రాష్ట్రస్థాయి ఎంపికైన శ్రావణిని ఉపాధ్యాయులు యం.చంద్రశేఖర్, పీడీ సరిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

ఇంటింటి ప్రచారంలో జనసేన నాయకులు

టిడిపి, జనసేనను ఆదరించండి :'మలిశెట్టి'

ప్రజాశక్తి- నందలూరు

రాష్ట్రంలోని వైసిపి పాలనకు చరమగీతం పలికి జనసేన, టిడిపిలకు ఆదరించాలని జనసేనపార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి మలిశెట్టి వెంకటరమణ కోరారు. బుధవారం నందలూరు గ్రామంలో 118వరోజు పవనన్న ప్రజాబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన జెండాలతో, గాజు గ్లాస్ గుర్తుతో, ఇంటింటికి తిరుగుతూ, కరపత్రాలు పంచుతూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మలిశెట్టి వెంకటరమణ వైసిపి పాలనపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతుందన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటిలో పవన్‌కల్యాణ్ పై అభిమానం చూపించడం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర చేనేత కార్యదర్శి రాటాల రామయ్య, నాయకులు భాస్కర పంతులు, వీరయ్య ఆచారి, గోపి, చౌడయ్య, పోలిశెట్టి శ్రీనివాసులు, గోవర్ధన్, కిషోర్, వెంకటసుబ్బయ్య, జనసేన వీరమహిళలు జడ్డ శిరీష, మాధవి పాల్గొన్నారు.

చమర్తి జగన్మోహన్‌రాజు సన్మానిస్తున్న యువకులు

'చమర్తి'ని సన్మానించిన యువత

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి రాజంపేట పార్లమెంట్ క్యాంప్ కార్యాలయంలో రాజంపేట పార్లమెంటు అధ్యక్షులు టిడిపి చమర్తి జగన్మోహన్‌రాజును యువత దుశ్శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత పార్టీ కోసం అహర్నిశలు కృషి చేయాలని, చంద్రబాబు నాయుడును సీఎం చేసుకుంటే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెంది అన్ని విధాల బాగుపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధికార ప్రతినిధి పాండురాజు, బాసినేని బాలాజీ, రాజేష్ వర్మ, రెడ్డి తేజ, నందు, మల్లికార్జున, మోహన్ పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

పీడీ బాలశేఖర్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పాఠశాల పీడీకి సన్మానం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని జడ్‌పిహెచ్‌ఎస్ కొత్తపేట ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న బాలశేఖర్‌ను బుధవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, పాఠశాల బృందం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ పాఠశాలలో క్రీడాభివృద్ధికి విశేషమైన కృషిచేసి తమ పాఠశాల నుంచి నలుగురు బాలికలను రాష్ట్రస్థాయి పోటీలలో నిలిపేందుకు కృషిచేసిన బాల సేకరణ సత్కరించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలోనూ వివిధ క్రీడల్లో రాణించి విద్యార్థుల భవిష్యత్‌కు నాంది పలకాలని ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటరత్నం, మల్లికార్జున, రాజయ్య, సుకన్య, సురేంద్ర, ప్రసాద్ రెడ్డి, కిషోర్, వెంకటరామిరెడ్డి, చంద్రశేఖర్, ఇంద్రావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా అమృత కలశ యాత్ర

ప్రజాశక్తి-నందలూరు

కలశయాత్రను ప్రారంభిస్తున్న జడ్జి పసుపులేటి శివశంకర్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బుధ వారం సమైక్య భారత్, అమృత కలశ యాత్ర, ర్యాలీ ఘనంగా నిర్వహించారు. రాజంపేట అదనపు జడ్జి పసుపులేటి శివశంకర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జీవిత చరిత్రను, ఆనాటి దేశ నాయకులు వారి దేశ భక్తిని విద్యార్థులకు వివరించి ఉత్తేజపరిచారు. ఎఎస్ఐ శంకర్‌నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకొని, నీతి, నిజాయతీ, విలువలతో కూడిన ప్రవర్తన అలవర్చుకోవాలని ఆకాంక్షించారు .ప్రిన్సిపల్ శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి కార్యక్రమం నిర్వహించి సామాజిక ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరారు. ఎన్ఎస్ఎస్‌పిఒ. డా. పెద్దిరెడ్డి నీలవేణి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ కార్యకర్తలు సమాజానికి వేగు చుక్కలుగా, శ్రమ జీవనానికి ప్రతీకలు గా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.